1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152



Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 03 సంచిక : 159
మంగళవారం 16 జూన్ 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



## ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం..


- సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- ఏపీ, సింగపూర్ మధ్య కొత్త భాగస్వామ్య అవకాశాలపై కీలక చర్చలు
- అమరావతి అభివృద్ధి, పురోగతిని ప్రధానికి వివరించిన చంద్రబాబు
- సెమీకండక్టర్లు, ఏఐ, గ్రీన్ హైడ్రోజన్ వంటి రంగాల్లో సహకారంపై దృష్టి
- ఏపీలో పెట్టుబడులకు రావాలని సింగపూర్ కంపెనీలకు సీఎం ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 15)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో సోమవారం సమావేశమయ్యారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్, సింగపూర్ మధ్య కొత్త భాగస్వామ్య అవకాశాలపై ఫలవంతమైన చర్చలు జరిపినట్లు సీఎం చంద్రబాబు స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన ▶మిగతా 2లో

## ఏపీ ప్రభుత్వంతో గూగుల్ జట్టు..

- ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు నిర్ణయం
- గూగుల్‌తో కలిసి పనిచేసేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు
- ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాల్లో భాగస్వామ్యానికి అంగీకారం
- లాజిస్టిక్స్ రంగంలో పెట్టుబడులపై వైసీహెచ్ గ్రూప్‌తో చర్చలు
- ఏపీలో యూఎన్ హాబిటాట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు సీఎం ప్రతిపాదన



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 15)

ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికతతో పాటు ఇతర కీలక రంగాల్లో అభివృద్ధిని వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, టెక్ దిగ్గజం గూగుల్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా ఇరుపక్షాల సమన్వయంతో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రెండు రోజుల సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు గూగుల్ ఆసియా-పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ వంటి అంశాలలో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవాలని ఇరువురు నేతలు ప్రాథమిక అంగీకారానికి వచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఏఐ మరియు డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన సహకారాన్ని అందించాలని గూగుల్ ప్రతినిధులకు సీఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ సేవల్లో ▶2లో

# ఏపీని గ్లోబల్ హబ్‌గా మార్చే దిశగా సీఎం చంద్రబాబు..



- గూగుల్, ఎన్‌యూఎస్‌తో కీలక భేటీలు
- గూగుల్ క్లౌడ్, సింగపూర్ వర్సిటీ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీని ఏఐ, డేటా హబ్‌గా మార్చేందుకు గూగుల్ తో కీలక చర్చలు
- నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయం
- అమరావతిలో క్యాంపస్ ఏర్పాటు చేయాలని ఎన్‌యూఎస్‌కు ప్రతిపాదన
- రాష్ట్ర అభివృద్ధికి సాంకేతిక, విద్యా రంగాల్లో భాగస్వామ్యంపై దృష్టి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 15)

సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు వివిధ సంస్థలతో వరుస భేటీలు నిర్వహిస్తూ బిజీగా ఉన్నారు. ఏపీని టెక్నాలజీ, విద్యారంగాల్లో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆయన కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గూగుల్ క్లౌడ్, సింగపూర్ జాతీయ విశ్వవిద్యాలయం (ఎన్‌యూఎస్) ఉన్నత స్థాయి ప్రతినిధులతో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.

**ఏపీలో ఏఐ, డిజిటల్ విప్లవం... గూగుల్‌తో భాగస్వామ్యం**

ముందుగా గూగుల్ క్లౌడ్ ఆసియా-పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఆర్టిఫిషియల్ ▶మిగతా 2లో

## కనీస మద్దతు ధరకు పంట ఎందుకు కొనుగోలు చేయట్లేదు?



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 15)

కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు పంటలను కొనుగోలు చేస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు కొనుగోలు చేయట్లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రశ్నించారు. కనీస ధరలు వస్తాయని ఆశగా సాగు చేసిన రైతులకు న్యాయం జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో టీజీ మార్క్‌ఫెడ్ కార్యాలయంలో మొక్కజొన్న కొనుగోళ్లపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇప్పటికైనా సేకరించిన పంటలను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## మెట్రో రెండో దశకు ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 15)

కేంద్ర ప్రభుత్వం మెట్రో రెండో దశకు ఇప్పటికే సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని 50 శాతం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా భాజపా ఎంపీలు రాజీనామా చేయాలని రేవంత్‌రెడ్డి అనడం విడ్డూరంగా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో రాహుల్, సోనియా, ప్రియాంకాగాంధీలు ఇచ్చిన హామీల ఆధారంగానే తెలంగాణ ప్రజలు ఓట్లు వేశారని, రెండున్నరేళ్లు గడిచినా వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట లో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ భాజపా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం 55 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందని, అందుకు నిధులు అందిస్తుందని తెలిపారు. హైదరాబాద్ నగరవాసులు అనేక సమస్యలతో సతమతమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ.. కేంద్రంలో మోదీ ప్రభుత్వం తెలంగాణకు రూ.13 లక్షల కోట్లకు పైగా సహాయం, ప్రాజెక్టులను అందించిందన్నారు. తెలంగాణకు ▶2లో

## జాతీయ సమగ్రత కోసం జనసేన ప్రస్థానం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 15)

జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సోమవారం దిల్లీలో 'సేన ప్రస్థానం.. జాతీయ సమగ్రత కోసం' అన్న పేరుతో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో విస్తృత సమావేశం నిర్వహిస్తున్నారు. ప్రజలు కేవలం ప్రాంతీయ అంశాలకే పరిమితం కాకుండా జాతీయవాదం, భాషలను గౌరవించే సంప్రదాయం, సంస్కృతిని అలవరచుకోవాలనే సందేశాన్ని ఇచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని తలపెట్టారు. జనసేన పార్టీ స్థాపించి పుష్కరకాలం పూర్తయిన సందర్భంగా జాతీయ ▶మిగతా 2లో

## 'కాక్రోచ్ జనతా పార్టీ'పై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు.. సుమతీ శతకంతో పోలిక!



- ఢిల్లీలో జనసేన పార్టీ సమావేశం
- కాక్రోచ్ జనతా పార్టీపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- సుమతీ శతకాన్ని ఉటంకిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు
- చీమల చేతిలో బలమైన పాము కూడా చనిపోతుందని వ్యాఖ్య
- విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 15)

దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో చర్చనీయాంశమైన 'కాక్రోచ్ జనతా పార్టీ' ఉద్యమంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. ఢిల్లీలో జనసేన పార్టీ నిర్వహించిన 'సేన ప్రస్థానం-జాతీయ సమైక్యత కోసం' సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చిన్న చిన్న శక్తులను తక్కువ అంచనా వేయకూడదని, అవి బలమైన ప్రభావాన్ని చూపగలవని సుమతీ శతకాన్ని ఉటంకిస్తూ వ్యాఖ్యానించారు. దేశంలో అవినీతి, నిరుద్యోగం, విద్యావ్యవస్థలోని లోపాలను నిరసిస్తూ యువత సోషల్ మీడియా వేదికగా ప్రారంభించిన ఉద్యమమే 'కాక్రోచ్ జనతా పార్టీ'. ఈ పేరుతో పలుచోట్ల నిరసనలు కూడా జరుగుతున్న విషయం తెలిసిందే. ▶మిగతా 2లో

## ఆయుష్మాన్ భారత్ పట్ల గర్విస్తున్నాం: మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 15)

దేశంలోని ప్రజలందరికీ తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి గత 12 ఏళ్లుగా ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఆరోగ్యకరమైన భారత్‌ను నిర్మించేందుకు భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని వెల్లడించారు. బలహీన వర్గాలకు అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రపంచంలోనే అతి పెద్ద ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ కలిగిన దేశంగా ▶మిగతా 2లో

## దేశ ఆర్థిక వ్యవస్థ బాగానే ఉంది.. కానీ..: మంత్రి నిర్మలా సీతారామన్

- భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని తెలిపిన నిర్మలా సీతారామన్
- వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని, నిరంతర సంస్కరణలు అవసరమని స్పష్టీకరణ
- ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరిక
- కొన్ని రంగాలకు విధానపరమైన మద్దతు ఇంకా అవసరమని వెల్లడి
- అభివృద్ధి ఫలాలు అందరికీ చేరాలంటే బలమైన వ్యవస్థలు అవసరమని సూచన



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 15)

భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని, అయితే ఈ వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీర్ఘకాలికంగా వృద్ధిని కొనసాగించాలంటే నిరంతర ఆవిష్కరణలు, సంస్కరణలు, వ్యవస్థల బలోపేతం చాలా అవసరమని ఆమె స్పష్టం చేశారు. ఇవాళ జరిగిన 'మైండ్‌మైన్ సమ్మిట్ 2026'లో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. "మన దేశం ఆర్థికంగా బాగానే ▶2లో

## ఇరాన్ నిధులపై ట్రంప్ మెలిక..

- రూ.లక్ష కోట్ల నిధులపై వీడని ప్రతిష్టంభన
- అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రక శాంతి ఒప్పందం ఖరారు
- మూడు నెలల సైనిక ఉద్రిక్తతలకు ముగింపు
- జూన్ 19న స్విట్జర్లాండ్‌లో అధికారికంగా సంతకాలు
- హర్మూజ్ జలసంధిపై ఆంక్షలు ఎత్తివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటన
- నిలిచిపోయిన నిధుల విడుదలే ఒప్పంద అమలుకు కీలకం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 15)

పశ్చిమ ఆసియాలో మూడు నెలలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రక శాంతి ఒప్పందం కుదిరింది. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చలు ఫలించి, ఇరు దేశాలు ఈ ఒప్పందానికి అంగీకరించాయి. ఈ నెల 19న స్విట్జర్లాండ్‌లో ఇరు దేశాల ప్రతినిధులు ఈ శాంతి పత్రాలపై అధికారికంగా సంతకాలు చేయనున్నారు. ఈ ఒప్పందం ఖరారైన వెంటనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ▶మిగతా 2లో

## ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ ఎలక్ట్రోకెమిస్ట్రీ, పాలిమర్స్ అండ్ ఇన్స్ట్రుమెంటల్ మెథడ్స్ అంశం పై ఉపన్యాసం



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 15)**

శామ్యూల్ జార్జ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెష్మాన్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ (ఎఫ్ఈడీ) ఆధ్వర్యంలో "ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ ఎలక్ట్రోకెమిస్ట్రీ, పాలిమర్స్ అండ్ ఇన్స్ట్రుమెంటల్ మెథడ్స్" అనే అంశంపై విశిష్ట అతిథి సోమవారం ఉపన్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హర్షిణి ఇంజినీరింగ్ కళాశాల బేసిక్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ సయ్యద్ రఫీ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎలక్ట్రోకెమిస్ట్రీ, పాలిమర్స్, ఆధునిక ఇన్స్ట్రుమెంటల్ పద్ధతులలో చోటుచేసుకుంటున్న నూతన ధోరణులు, సాంకేతిక పురోగతి, పరిశోధనా అవకాశాలు, అలాగే పారిశ్రామిక రంగంలో వాటి అనువర్తనాల పై ఆయన సమగ్రంగా వివరించారు. ఆధునిక ఇంజినీరింగ్, పరిశోధన, పరిశ్రమల అభివృద్ధిలో రసాయన శాస్త్రం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొంటూ, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని పరిశోధనల వైపు అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఫ్రెష్మన్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె డేనియల్ ముఖ్య వక్తను సాదరంగా ఆహ్వానించి, ఇలాంటి అకాడమిక్ కార్యక్రమాలు విద్యార్థుల విజ్ఞానాన్ని విస్తృతం చేయడంతో పాటు వారి సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఫ్రెష్మన్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ అధ్యాపక బృందాన్ని కళాశాల టెక్నికల్ అడ్వైసర్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ అభినందిస్తూ, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆసక్తి, సాంకేతిక నైపుణ్యాలు, ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించడంలో ఇటువంటి అతిథి ఉపన్యాసాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్, ఖాసిం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రాజబాబు, డీన్ డాక్టర్ ఎం మస్తానయ్య, అసిస్టెంట్ డీన్ కె విజయబాబు, విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్లు అందజేత



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 15)**

పొదిలి పట్టణంలో వివిధ సందర్భాల్లో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఫోన్లను ఎస్ఐ సూరెడ్డి రాజేష్ రికవరీ చేశారు. సుమారు 13 మంది బాధితులకు సంబంధించిన సెల్‌ఫోన్‌లను రికవరీ చేయడం జరిగింది. రికవరీ చేసిన సెల్ ఫోన్‌లను సోమవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎస్ఐ ఎస్ రాజేష్, పోలీసు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మొదటి పేజీ తరువాయి

# ఏపీని గ్లోబల్ హబ్‌గా మార్చే దిశగా

## సీఎం చంద్రబాబు..

ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా సెంటర్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా అభివృద్ధి చేసే అంశంపై ఇరువురు ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో గూగుల్ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు వీలుగా ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు ఏఐ టెక్నాలజీని వినియోగించుకోవడంలో సహకరించాలని చంద్రబాబు గూగుల్ క్లౌడ్‌ను కోరారు. గతంలో తాను ప్రవేశపెట్టిన రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్‌టీజీఎస్) వ్యవస్థను ఆధునిక క్లౌడ్ టెక్నాలజీలతో మరింత శక్తివంతం చేయడంపై చర్చించారు. రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ టెక్నాలజీలలో భారీ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రతిపాదించారు. విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలల్లో గూగుల్ సహకారంతో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగంలో సాధించిన విజయాలను వివరిస్తూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న 'సంజీవని' ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని గూగుల్‌ను ఆహ్వానించారు.

**అమరావతిలో సింగపూర్ వర్సిటీ... విద్యారంగంలో ముందడుగు**

అనంతరం, సింగపూర్ జాతీయ విశ్వవిద్యాలయం (ఎన్‌యూఎస్) ప్రెసిడెంట్ టాన్ ఎంగ్ చేయ్‌తో, ఆయన బృందంతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతిని ప్రపంచ స్థాయి విద్యా కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా అమరావతిలో ఎన్‌యూఎస్ అంతర్జాతీయ బ్రాంచ్ లేదా శాటిలైట్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు రాజధాని ప్రాంతంలో తమ కార్యకలాపాలు ప్రారంభించాయని గుర్తుచేశారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీలో ప్రపంచ స్థాయి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు సాంకేతిక, పరిశోధన సహకారాన్ని అందించాలని ఎన్‌యూఎస్‌ను కోరారు. అలాగే, గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షించేలా సరికొత్త విధానాల రూపకల్పనలో ఎన్‌యూఎస్‌కు చెందిన పాలసీ ఇనిస్టిట్యూట్ సహకారం తీసుకోవాలని ఆసక్తి కనబరిచారు. ఈ సందర్భంగా ఎన్‌యూఎస్ ప్రతినిధులు అమరావతి నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో అమరావతి మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో తమ భాగస్వామ్యాన్ని పలువురు ప్రొఫెసర్లు గుర్తు చేసు కున్నారు. అమరావతిలో క్యాంపస్ ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి ప్రతిపాదనపై తమ బోర్డులో చర్చిస్తామని ఎన్‌యూఎస్ ప్రెసిడెంట్ టాన్ ఎంగ్ చేయ్ హామీ ఇచ్చారు. ఈ సమావేశాలతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు చంద్రబాబు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

## ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం..

పలు రంగాల్లో సహకారం కోసం ఈ సమావేశం దోహదపడిందని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా, సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీస్, పరిశోధన–అభివృద్ధి వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారంపై ప్రధానంగా దృష్టి సారించినట్లు చంద్రబాబు తెలిపారు. వీటితో పాటు విశ్వవిద్యాలయాల మధ్య భాగస్వామ్యాలు, పట్టణ పాలన, నాయకత్వ అభివృద్ధి, లాజిస్టిక్స్, అధునాతన తయారీ వంటి అంశాలపై కూడా ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ముఖ్యంగా, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, సంస్థలతో అమరావతిని ఒక గ్లోబల్ బెంచ్‌మార్క్ రాజధాని నగరంగా తీర్చిదిద్దడంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన పురోగతిని ప్రధాని వాంగ్‌కు చంద్రబాబు వివరించారు. అమరావతి విజన్, పురోగతిని ప్రధాని లారెన్స్ వాంగ్ ప్రశంసించారని, దాని భవిష్యత్ సామర్థ్యంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ చర్చల్లో సాంకేతిక రంగాలతో పాటు ప్రకృతి వ్యవసాయం, ఆక్వాకల్చర్, ఆహార ఎగుమతులు, వైద్యారోగ్యం, స్వచ్ఛ ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా వంటి రంగాల్లోనూ సహకారాన్ని అన్వేషించినట్లు చంద్రబాబు వివరించారు. అమరావతి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని, ఆవిష్కరణలు, సుస్థిరత, ఆర్థిక అవకాశాలతో కూడిన భవిష్యత్‌కు తోడ్పడాలని సింగపూర్‌కు చెందిన ప్రభుత్వరంగ సంస్థలను, పారిశ్రామికవేత్తలను ఆయన ఈ సందర్భంగా సాదరంగా ఆహ్వానించారు. ఈ భేటీ ఏపీ–సింగపూర్ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఏపీ ప్రభుత్వంతో గూగుల్ జట్టు..

ఏఐ వినియోగానికి, 'సంజీవని' ప్రాజెక్టు అమలుకు సాంకేతిక భాగస్వామ్యం కావాలని కోరారు. అదేవిధంగా, రాష్ట్ర యువతకు ఏఐ, క్లౌడ్ టెక్నాలజీ రంగాలలో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని చంద్రబాబు ఈ సందర్భంగా ప్రతిపాదించారు. తన పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి లాజిస్టిక్స్ రంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. వైసీహెచ్ లాజిస్టిక్స్ గ్రూప్ ప్రతినిధులతో భేటీ అయి, రాష్ట్రంలో సప్లై చైన్ మరియు లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న సుదీర్ఘ తీరరేఖ, పోర్టులు మరియు మెరుగైన కనెక్టివిటీ వంటి మౌలిక వసతులను వివరిస్తూ పెట్టుబడులకు ఆహ్వానించారు. మరోవైపు, యూఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తోనూ సమావేశమైన సీఎం, రాష్ట్రంలో 'యూఎన్ హాబిటాట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు చొరవ చూపారు. పట్టణ ప్రాంతాల సుస్థిర అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కీలక సమావేశాల్లో ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారాయణ మరియు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మెట్రో రెండో దశకు ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం

కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందనే అంశంపై రేవంత్‌రెడ్డిని బహిరంగ చర్చకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. ఇతరుల రాజీనామాలు కోరే రేవంత్‌రెడ్డి ఒక రోజు వర్షానికే నగరంలో ప్రాణనష్టం సంభవించిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. మున్సిపల్ మంత్రిగా వైఫల్యం చెందిన ఆయనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎంఐఎం, భారాస, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని వారిది ఒక్కటే ఎజెండా అని ఆరోపించారు. ఎంపీ డా.కె.లక్ష్మణ్, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంరావు, భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, రమేశ్‌యాదవ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమగ్రత కోసం జనసేన ప్రస్థానం

సమైక్యత కోసం జనసేన కొనసాగించిన ప్రస్థానం తీరు, అనుసరించిన భావజాలం గురించి పవన్‌కల్యాణ్ వివరించనున్నారు. జనసేనకు చెందిన అన్ని స్థాయిల్లోని ప్రజాప్రతినిధులతోపాటు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, తెలంగాణ నాయకులు, కర్ణాటక, తమిళనాడు, కేరళలో ఇటీవల పార్టీలో చేరిన సభ్యులను ఆహ్వానించారు. దిల్లీ అశోక హోటల్ వేదికగా సోమవారం ఈ సమావేశం జరుగనుంది.

## 'కాక్రోచ్ జనతా పార్టీ'పై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు.. సుమతీ శతకంతో పోలిక!

ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "సుమతీ శతకంలో చెప్పినట్లు బలమైన సర్పం కూడా చలిచీమల చేతిలో చిక్కి చనిపోతుంది. ఈ మధ్య కాలంలో పుట్టుకొచ్చిన కాక్రోచ్ పార్టీని చూడగానే నాకు సుమతీ శతకం గుర్తొచ్చింది" అని అన్నారు. దేశ సమగ్రతకు భంగం కలిగించే శక్తులు సిద్ధంగా ఉన్నాయని, అటువంటి విభజనవాద ఆలోచనల్లో చిక్కుకోకూడదనే ఉద్దేశంతోనే ఢిల్లీలో సమావేశమయ్యామని పవన్ తెలిపారు. కోట్ల మంది కలిస్తే మంచి లేదా చెడు ఏదైనా బలమైన ప్రభావాన్ని చూపించగలరని పేర్కొన్నారు. విభజనవాదాన్ని సృష్టిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో మనం అందులో భాగస్వాములం కాకుండా, ఐక్యంగా ఎదురొడ్డి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆయుష్మాన్ భారత్ పట్ల గర్విస్తున్నాం: మోదీ

భారత్ నిలిచినందుకు గర్విస్తున్నామని పేర్కొన్నారు. 'పీఎం భారతీయ జన్ ఔషధి పరియోజన వంటి ఇతర పథకాలవల్ల ఔషధాలు, స్టెంట్లు, మోకాలి ఇంప్లాంట్లు తక్కువ ధరకే లభిస్తున్నాయి. అదే సమయంలో ఎక్కువ విద్యా సంస్థలు, సీట్లు అందుబాటులోకి రావడంతో అందరికీ వైద్య విద్య అందుతోంది. సంవత్సరాలుగా వైద్య వృత్తిలోకి రావాలనుకున్నవారు తమ సొంత ప్రాంతాలకు సమీపంలోని ప్రవేశాలను పొందుతున్నారు. మెరుగైన చికిత్స, సామాజిక భాగస్వామ్యంతో క్షయ రహిత భారత్‌వైపు దేశం తన ప్రయాణాన్ని వేగవంతం చేసింది. ఒకప్పుడు ప్రధాన ప్రజారోగ్య సవాళ్లుగా నిలిచిన కొన్ని వ్యాధులు క్రమంగా చరిత్రలో కలిసిపోతున్నాయి. ఆరోగ్యకర భారత్‌ను నిర్మించేందుకు ఇప్పటివరకు సాధించిన పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్తాం' అని ఆదివారం 'ఎక్స్'లో మోదీ పోస్టు చేశారు.

## దేశ ఆర్థిక వ్యవస్థ బాగానే ఉంది..

రాణిస్తోందని నాకు తెలుసు. కానీ, మన పనితీరును మనం నిరంతరం జాగ్రత్తగా విశ్లేషించుకోవాలి. ఇంకా ఎక్కడ మెరుగుపరుచుకోవాలో గుర్తించాలి" అని అన్నారు. కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే సరిపోదని, స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధి కోసం బలమైన సంస్థలు, సమర్థవంతమైన విధానాలు, పటిష్ఠమైన మద్దతు వ్యవస్థలు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్ వంటి పెద్ద, సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని నిలబెట్టుకోవాలంటే సామర్థ్యాలను బలోపేతం చేయడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా చూడటం కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు. "పురోగతి దానంతట అదే వస్తుందని భావించకూడదు. వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి నిరంతర కృషి, ఆవిష్కరణలు, సంస్కరణలు తప్పనిసరి" అని ఆమె పేర్కొన్నారు. అనేక రంగాలు బలంగా రాణిస్తున్నప్పటికీ, ముఖ్యంగా సంక్లిష్టమైన, మధ్యంతర ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన కొన్ని రంగాలకు విధానపరమైన మద్దతు ఇంకా అవసరమని ఆమె అంగీకరించారు. దీర్ఘకాలంగా ఉన్న సవాళ్లను నిర్మాణాత్మక సంస్కరణలు, మెరుగైన అమలు లేదా కొత్త విధానాల ద్వారా ఎలా పరిష్కరించవచ్చో విధానకర్తలు నిరంతరం పరిశీలించాలని అన్నారు.

**ఎల్ నినోపై హెచ్చరిక**

ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంపై కేంద్ర మంత్రి కీలక హెచ్చరిక చేశారు. దీని కారణంగా రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని, ప్రభుత్వం అందుకు సిద్ధమవుతోందని తెలిపారు. "కొన్ని ప్రాంతాలు పొడిగా ఉండొచ్చు, మరికొన్ని చోట్ల అధిక వర్షాలు కురవొచ్చు. ఇది ఏడాది పొడవునా ఆందోళన కలిగించే అంశం. అయితే, ఈసారి ఎల్ నినో కారణంగా బలహీనమైన రుతుపవనాలకు మేం సిద్ధమవుతున్నాం" అని నిర్మల వివరించారు. కోవిడ్–19 మహమ్మారి అనంతర ప్రభావాలు ఇంకా ప్రణాళికలను ప్రభావితం చేస్తున్నప్పటికీ, పెద్ద అంతరాయాలు ఏవీ ఊహించడం లేదని ఆమె తెలిపారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విధానాలను మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు.

## ఇరాన్ నిధులపై ట్రంప్ మెలిక..

కీలక ప్రకటన చేశారు. హర్మూజ్ జలసంధిపై ఉన్న నౌకాదళ ఆంక్షలను తక్షణమే ఎత్తివేస్తున్నట్లు 'ట్రూత్ సోషల్' వేదికగా వెల్లడించారు. "ఇరాన్‌తో ఒప్పందం పూర్తయింది. ప్రపంచ దేశాల నౌకలు.. మీ ఇంజన్లు స్టార్ట్ చేయండి" అంటూ చమురు సరఫరాను పునరుద్ధరించాలని పిలుపునిచ్చారు. ఈ ఒప్పందం ప్రకారం, లెబనాన్‌తో సహా అన్ని సరిహద్దుల్లో తక్షణ కాల్పుల విరమణ అమలులోకి వస్తుంది. అయితే, ఈ ఒప్పందం పూర్తిస్థాయిలో అమలయ్యేందుకు ఇరాన్‌కు చెందిన నిధుల విడుదల అంశం కీలకంగా మారింది. అమెరికా ఆంక్షల కారణంగా వివిధ దేశాల్లో నిలిచిపోయిన 12 బిలియన్ డాలర్ల (సుమారు రూ. లక్ష కోట్లు) నిధులను చర్చలకు ముందే విడుదల చేయాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్‌ను ట్రంప్ తోసిపుచ్చారు. ఒప్పందంలోని నిబంధనలను ఇరాన్ అమలు చేసిన తర్వాతే, పనితీరు ఆధారంగా విడతల వారీగా మానవతా దృక్పథంతో నిధులను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. అణు ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే మళ్లీ దాడులు తప్పవని హెచ్చరించారు. ఈ శాంతి ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. స్విట్జర్లాండ్‌లో జరిగే ఈ సమావేశం పశ్చిమాసియాలో శాంతి స్థాపన దిశగా కీలక ముందడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**కొనుగోళ్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**
**రూ.1000 కోట్లు కేటాయించాలి**
**పొగాకు రైతుల ఉద్యమానికి సీపీఎం మద్దతు**
**సీపీఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కే మాబు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)**

వర్జీనియా పొగాకు రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిన నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకుని కొనుగోళ్ల కోసం చెరో రూ.500 కోట్లు చొప్పున మొత్తం రూ.1000 కోట్లు కేటాయించాలని సీపీఎం జిల్లా కమిటి డిమాండ్ చేసింది. పార్టీ జిల్లా కమిటి తరుపున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కిలో పొగాకును రూ.250కు తగ్గకుండా కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. రాష్ట్రంలో వర్జీనియా పొగాకు అమ్మకాలు ప్రారంభమై రెండు నెలలు గడిచినా ఇప్పటివరకు కేవలం 10 శాతం పంట మాత్రమే కొనుగోలు జరిగిందని తెలిపారు. గత ఏడాది కిలోకు రూ.280తో ప్రారంభించగా ఈ సారి గరిష్ట ధర రూ.250కే పరిమితమైందన్నారు. ప్రారంభంలో ప్రకటించిన ధరలను



కూడా క్రమంగా తగ్గిస్తూ కనీస ధరలను రూ.160 వరకు దిగజార్చారని విమర్శించారు. నాణ్యమైన పొగాకు పండినప్పటికీ 'నో బిడ్'ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పొగాకు కంపెనీలు సిండికేట్‌గా మారి రైతుల శ్రమను కారుచౌకగా దోచుకుంటున్నాయని, అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె.మాబు విమర్శించారు. ఇప్పటికే ఎరువులు, పురుగుమందులు, ఇతర ధరలు పెరగడంతో సాగు ఖర్చులు విపరీతంగా పెరిగాయని, ప్రస్తుత ధరలతో ఒక్కో బ్యారన్‌కు రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు నష్టం వచ్చే పరిస్థితి నెలకొందన్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. పొగాకు ద్వారా కేంద్ర ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం లభిస్తోందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల రూపంలో భారీ ఆదాయం వస్తోందని తెలిపారు. అదే సమయంలో సిగరెట్ కంపెనీలు కోట్లాది రూపాయల లాభాలు ఆర్జిస్తున్నాయని చెప్పారు. అయితే పొగాకు పండించిన రైతుకు మాత్రం పెట్టుబడి కూడా తిరిగి రాని పరిస్థితి నెలకొనడం అన్యాయమన్నారు. రైతులు తమ పంటను "ఎంతకో కొంతకు కొనుగోలు చేయండి" అంటూ ప్రభుత్వాలను అర్థించాల్సిన అవసరం లేదని మాబు స్పష్టం చేశారు. రైతులు భిక్ష అడగడం లేదని, తమ శ్రమకు తగిన న్యాయమైన ధర కోరుతున్నారని పేర్కొన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం రూ.500 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.500 కోట్లు కేటాయించి పొగాకు బోర్డు, ఎస్‌టీసీ, మార్క్‌ఫెడ్, పొగాకు ఉత్పత్తి దారుల సమాఖ్య ద్వారా నిల్వలన్నింటినీ కొనుగోలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వాలు నిధులు కేటాయించి చేపట్టిన కొనుగోళ్ల ద్వారా కంపెనీలు లాభపడ్డ విషయాన్ని గుర్తు చేశారు. పొగాకు రైతుల సమస్యలపై మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్పందించి వేలం కేంద్రాలను సందర్శించాలని మాబు కోరారు. రైతులకు న్యాయమైన ధర సాధించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలకు, 19న నిర్వహించనున్న ట్రాక్టర్ ర్యాలీకి సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. రైతుల హక్కుల సాధన కోసం జరిగే పోరాటాలకు పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

16.06.26 మంగళవారం


# రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం

- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారు
- కొండపి నియోజకవర్గంలో రెండేళ్లలోనే రూ.532 కోట్ల అభివృద్ధి పనులు
- ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం సుస్థిరకాలం అధికారంలో ఉండాలి
- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- టంగుటూరులో కొండపి నియోజకవర్గ స్థాయి
- 2 ఏళ్ల నమ్మకం-అభివృద్ధి-సంక్షేమం విజయోత్సవ సభ





(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 15)

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం టంగుటూరులో కొండపి నియోజకవర్గస్థాయి 2 ఏళ్ల నమ్మకం- అభివృద్ధి-సంక్షేమం విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి, ఒంగోలు టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సభలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, దీపం, సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. కొండపి నియోజకవర్గంలో రెండేళ్లలోనే రూ.532 కోట్ల అభివృద్ధి పనులు చేశాం. 2012లో కొండపి రోడ్డు మంజూరు చేయిస్తే (తరువాయి 4లో...)




# సమగ్ర ఓటర్ల జాబితాను తయారు చేయడమే సర్ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 15)

సమగ్ర ఓటర్ల జాబితాను తయారు చేయడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సర్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో తప్పులు లేకుండా వంద శాతం కచ్చితత్వం తో ఉండేందుకే ఎన్నికల సంఘం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ ప్రక్రియలో వేరే చోటికి శాశ్వతంగా

4

# ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటుకు ధీటుగా ఉండాలి


- దాతల సహకారంతో వేలాది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు
- నియోజకవర్గంలో 11,500 విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ
- దాతల సాయంతో దివ్యాంగులకు 200 ట్రై స్కూటీలు
- సూర్యఘర్‌తో ప్రతి ఇంటికి సౌర విద్యుత్
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జూన్ 15)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యాబోధనలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ముందుకు సాగాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సూచించారు. అద్దంకి నియోజకవర్గంలో సోమవారం పర్యటించిన మంత్రి కొప్పెరపాలెం, మల్లాయపాలెం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. కొప్పెరపాలెంలో 111 మంది, మల్లాయపాలెంలో 43 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. అనంతరం మల్లాయపాలెం కాలనీలో ప్రధాని సూర్యఘర్ యోజనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్లు చెప్పారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 11,500 మందికిపైగా విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేసినట్లు వెల్లడించారు. దాతల సహకారంతోనే పేద, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయగలుగుతున్నామని పేర్కొన్నారు. ఇదే తరహాలో 200 మంది దివ్యాంగులకు ఉచితంగా ట్రై స్కూటీలు పంపిణీ చేసినట్లు తెలిపారు.



4



# ఏసిబి వలలో డిప్యూటీ తహశీల్దార్ పృథ్వీ

- రూ.25 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం
- ఆర్డీఓ కార్యాలయంలో ఏసిబి కి పట్టుబడ్డ మొదటి ఉద్యోగి
- డిటి నివాసంలో కూడా ఏసిబి సోదాలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 15)

ఏసిబి అధికారులు ఓ రెవిన్యూ ఉద్యోగిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న సంఘటన సోమవారం కనిగిరిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కనిగిరి రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా చుండి పృధ్వీరాజ్ పని చేస్తున్నారు. ఆయన రెవిన్యూ డివిజన్ పరిధిలోని సిఎస్‌పురం మండలం కంభంపాడుకు చెందిన సబ్ డివిజన్ కరెక్షన్ కోసం వేల్పుల వెంకటేశ్వర్లు నుంచి రూ.25 వేలు నగదు తీసుకుంటుండగా ఏసిబి డిఎస్పీ రామకృష్ణుడు ఆధ్వర్యంలో ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కంభంపాడు రెవిన్యూలో ఎల్‌పిఎం నెంబర్ 594 కు సంబంధించి సబ్ డివిజన్ కరెక్షన్ కు ఆర్డీఓకు వేల్పుల వెంకటేశ్వర్లు దరఖాస్తు చేసుకున్నారు. కరెక్షన్ చేసేందుకు డిప్యూటీ తహశీల్దార్ పృధ్వీరాజ్ రూ.25 వేలు డిమాండ్ చేయడంతో వేల్పుల వెంకటేశ్వర్లు ఏసిబి అధికారులను ఆశ్రయించారు.

వారి సూచనల మేరకు డిటి పృధ్వీరాజ్‌కు కెమికల్ కలిపిన రూ.25 వేలు నగదు ఇస్తుండగా అక్కడే మాటు వేసి ఉన్న ఏసిబి అధికారులు అతడిని పట్టుకున్నారు. ఆర్‌డిఓ కార్యాలయంలో ఏసిబి దాడులు జరగడంతో ఉద్యోగులు భయాందోళనకు గురయ్యారు. ఎంఆర్‌ఓ కార్యాలయంతో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని అధికారులు చల్లగా జారుకున్నారు. డిటి నుండి నగదు స్వాధీనం చేసుకున్న ఏసిబి అధికారులు ఆయన ఇంటిలో కూడా సోదాలు నిర్వహించారు. కార్యాలయానికి సంబంధించిన రికార్డులు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. నిందితుడిని నెల్లూరు ఏసిబి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసిబి డిఎస్పీ తెలిపారు. (తరువాయి 4లో...)



# దామచర్ల కుటుంబ సభ్యులకు స్వాగతం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)

అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, సతీమణి నాగ సత్యలత, కుమార్తెలు అనూషా లక్ష్మీ, తనూజ లక్ష్మి లకు ఒంగోలు నియోజకవర్గ టిడిపి నేతలు బొకేలు అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, కుర్రా అయ్యప్ప, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటుకు ధీటుగా ఉండాలి





**విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతం...**

ఆర్డీఎస్ఎస్ పథకం కింద మల్లాయపాలెంలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు 290 కొత్త విద్యుత్ స్తంభాలు, నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

**సూర్యఘర్‌కు విశేష స్పందన...**

పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ముందుకొచ్చే ప్రతి అర్హ కుటుంబానికి సోలార్ కనెక్షన్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పారు. ముఖ్యంగా ఓసీ, బీసీ వర్గాలకు చెందిన వినియోగదారులు ఈ పథకం ద్వారా సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని కేంద్ర ప్రభుత్వ రాయితీలను పొందవచ్చని వివరించారు.

**ప్రతి హామీ అమలు....**

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ విజయాలను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నాయకులు, కార్యకర్తలు సమర్థంగా తిప్పికొట్టాలని, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.

**అర్జీలు స్వీకరించిన మంత్రి గొట్టిపాటి...**

బల్లికురువ ఎంపీడీఓ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రజా వేదిక నిర్వహించారు. స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి గొట్టిపాటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ విజయాలను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నాయకులు, కార్యకర్తలు సమర్థంగా తిప్పికొట్టాలని, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.

## చాత్రాలయ విద్యార్థులకు 200 నోట్‌బుక్స్ పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, జూన్ 15)**

నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా జీవీకేసీ స్వామి దయానంద సేవాశ్రమంలోని విద్యార్థులకు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో 200 నోట్‌బుక్స్‌ను అందజేశారు. సంఘం అధ్యక్షుడు ప్రత్తి వెంకట సుబ్బారావు చాత్రాలయ సేవక్‌కు నోట్‌బుక్స్‌ను అందించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ స్వామి దయానంద సేవాశ్రమంలో ఈ విద్యా సంవత్సరానికి 60 మంది విద్యార్థులను చేర్చనున్నట్లు స్వామి సైర్యానంద సరస్వతి తెలియజేయడం ఆనందదాయకమన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి పట్టభద్రుల సంఘం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, వారి భవిష్యత్తు అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆమోదగిరిపట్నం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు, సంఘ సభ్యులు రంగనాథ గుప్తా, జ్యోతి, సీతారావమ్మ, సేవక్ సుబ్రహ్మణ్యం, బెంజిమెన్, తదితరులు పాల్గొన్నారు.

## కొరిశపాడులో ప్రత్యేక ఓటరు నమోదు సర్వే ప్రారంభం



**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, జూన్ 15)**

మండలంలోని అన్ని గ్రామాల్లో నేటి నుంచి ప్రత్యేక ఓటరు నమోదు (ఎస్ఐఆర్) కార్యక్రమం చేపడుతున్నట్లు తహసీల్దార్ జి వి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ మేరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను సేకరిస్తారని పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా మరణించిన వారి పేర్లు, అనర్హ ఓట్లను గుర్తించి ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా రూపొందించనున్నట్లు తెలిపారు. నెల రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలు అవసరమైన వివరాలు అందించి బీఎల్‌వోలకు సహకరించాలని ఎంఆర్వో కోరారు. ఓటరు జాబితా శుద్ధి ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆయన అన్నారు.

## ఏపిఏఐఎం యాప్ ద్వారా మాత్రమే రైతులకు యూరియా, డిఎపి పంపిణీ

**మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్**



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 15)**

ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంటలు సాగుచేయు రైతులు యూరియా, డిఏపి, ఎరువులు కావలసినవారు వారి రైతు సేవాకేంద్ర, గ్రామ వ్యవసాయ సహాయకుని వద్ద, ప్రస్తుతం సాగుచేసిన, కొద్ది రోజులలో సాగు చేయబోవు పంటలు విస్తీర్ణం వివరాలతో, ఆధార్ కార్డు పట్టాదారు పాస్‌బుక్, లేదా 1బి నమునా తీసుకొని వెరిఫికేషన్ పూర్తి చేసుకొన్న తరువాత మాత్రమే, సొసైటీ, రైతు సేవా కేంద్రాల, ప్రైవేట్ డీలర్స్ వద్ద, యూరియా, డిఏపి ఎరువులు పొందేందుకు వీలు అవుతుంది. ఎరువులు కావలసిన రైతులు మీ రైతుసేవా కేంద్రం, గ్రామవ్యవసాయ సహాయకుని వద్ద వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసుకొని, ఆధార్ కార్డు మీ ఆధార్‌కి లింక్ అయిన మొబైల్ నెంబర్ గల ఫోన్‌ని తీసుకొని ఎరువుల దుకాణనికి వెళ్లి ఎరువులు ఎటువంటి ఆటంకం లేకుండా పొందవచ్చు. కౌలుకు సాగు చేస్తున్న రైతులు, పొలం సొంతదారులు యొక్క పట్టాదారు పాస్ బుక్ లేదా 1బి పొలం సొంతదారుల ఆధార్‌కి లింక్ అయినా మొబైల్ నెంబర్ తీసుకొని ఎరువుల డీలర్స్ వద్దకు వెళ్లి యూరియా, డిఎపి పొందవచ్చు పొలం సొంతదారుడు డీలర్‌కి ఓటిపి చెప్పవలసి ఉంటుంది. లేక పొలం కౌలు రైతు పేరు ఆధార్, మొబైల్ నెంబర్‌తో పంట నమోదు చేసుకుని పై ఎరువులు పొందవచ్చు. వెబ్ ల్యాండ్‌లో వివరాలు లేని రైతులు తాలూకా భూముల సాగుకు సంబంధించి మండల వ్యవసాయ అధికారి, వారు సాగు చేయు పంట విస్తీర్ణం వివరాలు పరిశీలించి యూరియా డిఎపి పొందుటకు సిఫార్సు చేస్తారు. అని వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్ తెలియజేశారు.

## రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం








ఏడేళ్ల తర్వాత తిరిగి తెదేపా నిర్మించింది. అభివృద్ధికి చిహ్నం తెదేపా, కొండపి నియోజకవర్గంలో పంచాయతీరాజ్, విద్యుత్తుశాఖ, అర్‌అండ్‌బి, నీటిపారుదల, వైద్యశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, సంగమేశ్వరం తదితర శాఖల పనులకు రూ.532 కోట్లతో పనులు చేపట్టామన్నారు. దేశ వ్యాప్తంగా అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం మాత్రమే. పేదల కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. డీఎస్సీ పోస్టింగులపై కులాలకు ఆపాదించి కులాల మధ్య రెచ్చగొట్టే చేష్టలు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్యాన్ని గౌరవించే స్వేచ్ఛను ఇస్తే వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో హౌసింగ్ ద్వారా ఇళ్లు నిర్మించుకుంటే ఒక్క రూపాయి ఇవ్వకుండా ఆ నిధులను పక్కదోవ పట్టించారు. అమరావతి నిర్మాతగా చంద్రబాబు పేరు ఉండకూడదన్న కారణంతో వైకాపా పేటిఎం బ్యాచ్ నేటికీ అమరావతిపై విషప్రచారమే చేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం సుస్థిరకాలం అధికారంలో ఉండాలని ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కోరారు.

## ఏసిబి వలలో డిప్యూటీ తహశీల్దార్ పృథ్వీ



## సమగ్ర ఓటర్ల జాబితాను తయారు చేయడమే సర్ లక్ష్యం

వలస వెళ్లిన వారిని, అర్హత లేని వారిని, మరణించిన వారిని తొలగించాలన్నారు. ఒకే వ్యక్తి పేరు మీద ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉంటే గుర్తించి వాటిని సైతం తీసివేయాలన్నారు. 18 ఏళ్లు నుండి ఇంకా ఓటరుగా నమోదు చేసుకొని వారిని నూతన ఓటర్లుగా చేర్పించాలన్నారు. అదే విధంగా స్థానికంగా ఓటరుగా ఉన్న వారిని మాత్రమే బిఎల్వోలుగా నియమించాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు అందరూ కచ్చితంగా పాటించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మార్కాపురం, కనిగిరి ఆర్డీవోలు వెంకట శివరామిరెడ్డి, అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దామచర్ల కుటుంబ సభ్యులకు స్వాగతం



## చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 15)**

చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేయాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె సుమతి అన్నారు. అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని సోమవారం పట్టణంలోని 9వ వార్డు బిసి కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నారులను రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్చి వారి పై మానసిక ఒత్తిడి తేవద్దన్నారు. 3 నుండి 5 సంవత్సరాల వరకు చిన్నారులను ఆటపాటల ద్వారా చదువు వైపు ఆకర్షితులయ్యేలా చేసేది అంగన్‌వాడీలేనన్నారు. అంగన్‌వాడీల్లో సరైన పౌష్టికాహారంతో పాటు పూర్వ ప్రాథమిక విద్య ద్వారా చిన్నారుల్లో మేథోశక్తిని పెంచడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, చిన్నారులతో బిసి కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాలూరి రవికుమారి, చాగంరెడ్డి మల్లేశ్వరి, సింగరాజు సుజాత, విష్ణుప్రియ, తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకు ముమ్మరంగా నైట్ చెకింగ్
# అనుమానితుల పై ప్రత్యేక నిఘా

## అసాంఘిక కార్యకలాపాల కట్టడికి కట్టుదిట్టమైన చర్యలు
## జిల్లా పోలీసుల ముమ్మర గస్తీ
## ఏటీఎంలు, లాడ్జిలు, ప్రధాన వ్యాపార కేంద్రాల పై ప్రత్యేక నిఘా






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)
నేరాల నియంత్రణే, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తున్నారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది రాత్రి వేళల్లో గస్తీ విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం రాత్రి దర్శి డీఎస్పీ బాలమురళీకృష్ణ పర్యవేక్షణలో స్పెషల్ పార్టీ సిబ్బంది వెపన్ (తుపాకీ)తో ఒంగోలు పట్టణంలో విస్తృతంగా గస్తీ నిర్వహిస్తూ నైట్ పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేస్తున్నారు. దొంగతనాలు, ఇతర నేర సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల పై క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. జిల్లాలోని ఏటీఎంలు, బ్యాంకులు, ప్రధాన వ్యాపార కేంద్రాల వద్ద భద్రతా చర్యలను మరింత ముమ్మరం చేస్తూ, ఏటీఎం కేంద్రాల వద్ద పోలీసులు నిరంతర గస్తీ నిర్వహిస్తూ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పరిశీలిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులను విచారించడంతో పాటు, వాహనాలను తనిఖీ చేసి వాటి రవాణా వివరాలను సేకరిస్తున్నారు. పాత నేరస్తులు, చెడునడత కలిగిన వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తుల పై ప్రత్యేక నిఘా ఉంచి, మొబైల్ చెక్ డివైసుల ద్వారా వారి వివరాలను తనిఖీ చేస్తున్నారు. జిల్లాలో ఎటువంటి నేరలకు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన నిఘా, గస్తీ చర్యలు చేపట్టారు. లాడ్జిలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అక్కడ ఉండే వారి ఆధార్ వివరాలను పరిశీలించి నమోదు చేస్తున్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేర నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాల కట్టడి పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించే దిశగా రాత్రి వేళల్లో అల్లర్లు, గొడవలు, దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ, కారణం లేకుండా తిరిగే ఆకతాయిల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.




## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యం

మీ కోసం కార్యక్రమం నిర్వహించిన మార్కాపురం జిల్లా పోలీసులు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 39 ఫిర్యాదులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)
ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పి యు నాగరాజు, పోలీస్ అధికారులు సోమవారం మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను అధికారులు స్వీకరించి వారితో మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంభందిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు మరియు ఇతర సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ప్రజల విశ్వాసం పెంపొందించడమే కాకుండా బాధితులకు తక్షణ సహాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, గిద్దలూరు అర్బన్ సీఐ కె సురేష్, కనిగిరి సిఐ శ్రీనివాసరావు, కంభం సీఐ కె మల్లికార్జునరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్ పితామహుడు జస్టిస్ భగవతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)
ప్రజాహిత వ్యాజ్యం (పిల్) రూపకర్తగా జస్టిస్ పిఎన్ భగవతి భారత న్యాయవ్యవస్థ చరిత్రలో అత్యంత ప్రభావశీలులైన న్యాయమూర్తులలో ఒకరుగా నిలిచిపోయారని హైకోర్టు న్యాయవాది షేక్ కరిముల్లా పేర్కొన్నారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలులో జస్టిస్ పిఎన్ భగవతి వర్ధంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ కరిముల్లా మాట్లాడుతూ ప్రజా హిత వ్యాజ్యం అభివృద్ధికి చేసిన కృషి కారణంగా ఆయనను "పిల్ పితామహుడు" అని పిలుస్తారని భారత సుప్రీంకోర్టు 17వ ప్రధాన న్యాయమూర్తిగా న్యాయవ్యవస్థ క్రియాశీలంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని వివిధ తీర్పుల ద్వారా ఆయన చాటి చెప్పారని అన్నారు. భారతదేశంలో 'ప్రజాహిత వ్యాజ్యం' విధానాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి పేదలు, ఖైదీలు, కార్మికులు, మహిళలు, అణగారిన వర్గాలకు సమాన న్యాయం అందేలా న్యాయవ్యవస్థను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దారన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు)ను విస్తృతంగా వ్యాఖ్యానించి, గౌరవప్రదమైన జీవితం, న్యాయ సహాయం, వేగవంతమైన విచారణ వంటి హక్కులను దాని పరిధిలోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారని, జస్టిస్ భగవతిని ప్రజలందరూ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు కే శేషాద్రి, ఎం నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## స్టాప్ డయేరియా ప్రచార కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 15)
వర్షాకాలంలో చిన్నారుల్లో విరేచనాల (డయేరియా) వ్యాధి ప్రబలే అవకాశాలు అధికంగా ఉండటంతో, 5 సంవత్సరాల లోపు పిల్లలను డయేరియా వల్ల కలిగే అనారోగ్యం, మరణాల నుండి రక్షించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో "స్టాప్ డయేరియా ప్రచార కార్యక్రమం 2026" సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఎం విజయసునీత చేతుల మీదుగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాలలో 5 సంవత్సరాల లోపు పిల్లల కుటుంబాలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందజేయబడతాయి. ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ద్రావణం తయారీ విధానాన్ని ప్రదర్శించి, విరేచనాల నివారణ మరియు చికిత్సపై అవగాహన కల్పిస్తారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, అంగన్వాడీ కేంద్రాలలో కార్నర్లు ఏర్పాటు చేసి అవసరమైన చికిత్స అందించబడుతుంది.

**డయేరియా నివారణకు ముఖ్య సూచనలు :**

పిల్లలకు విరేచనాలు ప్రారంభమైన వెంటనే ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలి. వైద్యుల సూచన మేరకు 14 రోజుల పాటు జింక్ మాత్రలు వాడాలి. తల్లిపాలను కొనసాగించాలి, పిల్లలకు అదనపు ఆహారం అందించాలి. తాగునీటిని శుభ్రంగా నిల్వ చేసి ఉపయోగించాలి. మరుగుదొడ్ల వినియోగాన్ని ప్రోత్సహించాలి. ఆహారం తయారుచేసే ముందు, పిల్లలకు ఆహారం పెట్టే ముందు, మల విసర్జన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవాలి. పిల్లలలో నీరసం, జ్వరం, రక్తంతో కూడిన విరేచనాలు లేదా తాగలేని పరిస్థితి కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి. జిల్లాలోని ప్రజలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, పాఠశాలలు, అంగన్వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని "డయేరియా రహిత జిల్లా–ఆరోగ్యవంతమైన బాల్యం" లక్ష్య సాధనకు సహకరించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మనసషే విజ్ఞప్తి చేసారు. సదరు కార్యక్రమంలో డాక్టర్ సృజన, డాక్టర్ రాహుల్, ఇతర ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుచిత్ర వీరయ్య చౌదరి

### చేతుల మీదుగా అవార్డ్ తీసుకోవడం ఆనందంగా ఉంది





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 15)
40 రోజుల పాటు జరిగిన సమ్మర్ క్యాంపు సంస్థ వారు ఎలాంటి నిధులు కేటాయించక పోయినా ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగ మిత్రులు, మహిళా ఉద్యోగులు 3 నెలల నుండి జీతాలు రాక పోయినా వారి సొంత ఖర్చులతో ఎవరి స్థాయికి తగిన విధంగా వారు రాష్ట్రంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. అందులో ఉలవపాడు గ్రామంలో తనకున్న అనుకూల పరిచయాలు ఉపయోగించుకొని కొంచం మెరుగ్గా క్యాంప్ నిర్వహించినందుకు గాను ప్రకాశం జిల్లా తరుపున సెలెక్ట్ అయిన 5 మందిలో (ఉలవపాడు, మార్కాపురం, ఉప్పుగుండూరు, చిన్న గంజాం, ఒంగోలు) తానూ ఒకడిగా సోమవారం ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుచిత్ర వీరయ్య చౌదరి చేతుల మీదుగా అవార్డ్ తీసుకోవడం ఆనందంగా ఉంది. (అవార్డు వచ్చిన వారే సమర్థులు కారు, అవార్డ్ రానివారు అసమర్థులు కారు, ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది) కానీ ఈ అవార్డ్ తనకు రావడానికి కారకులైన పాత్రికేయ మిత్రులకు ముందుగా కృతజ్ఞతలు తెలుపుకోవాలన్నారు. గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్ మొదలైన దగ్గర నుండి చివరి రోజు వరకు ఇక్కడ జరిగే ప్రతి కార్యక్రమాన్ని వారి మీడియా ద్వార ప్రజల్లోకి తీసుకెళ్లి విపరీతమైన ప్రచారం కల్పించి తల్లిదండ్రులే వారి పిల్లలను గ్రంథాలయానికి పంపే విధంగా సహకరించిన పాత్రికేయ మిత్రులు అందరికీ పేరు, పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అలాగే ప్రతిరోజూ న్యూస్ పేపర్లో వచ్చిన వార్తలను చూసి స్పందించి విద్యార్థులకు స్నాక్స్ అందించిన దాతలకు, అలాగే ప్రతి రోజూ 40 మంది పిల్లలకు తగ్గకుండా గ్రంథాలయానికి పంపిన విద్యార్థుల తల్లిదండ్రులకు పేరు, పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. చివరిగా చదువన్నా, విద్యార్థులన్నా ఎక్కువ మక్కువ చూపించే గ్రంథాలయ భవన దాత కోటిరెడ్డి సుచరితారెడ్డి ఉలవపాడు గ్రంథాలయంలో జరిగే ప్రతి కార్యక్రమాలకు తనతో సహకరిస్తూ జిల్లాలో మన గ్రంథాలయంతో పాటు తనకూ గుర్తింపు రావడానికి కారకులైన కోటిరెడ్డి సుచరితారెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలుపుకుంటానని గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావు తెలియజేశారు.

## వాచ్‌మెన్‌లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)
అపార్ట్మెంట్‌లలో వాచ్మెన్‌లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, దాని ద్వారా కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా అపార్ట్మెంట్ వాచ్మెన్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ మోహన్ మాట్లాడుతూ గ్రామాల్లో జీవనోపాధి లేక వేలాది మంది కార్మికులు పట్టణాలకు వలస వస్తున్నారని, అటువంటి వారిలో వేలాది మంది కార్మికులు వివిధ అపార్ట్మెంట్లలో వాచ్మెన్ లుగా పనిచేస్తున్నారని, వారిని ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి, భవనిర్మాణ కార్మికులకు ఏ విధంగా సంక్షేమ బోర్డు ఉందో, ఆ విధంగా అపార్ట్మెంట్ వాచ్మెన్‌లకు కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనుకోకుండా ఎటువంటి ప్రమాదాలు జరిగిన ఆ సంక్షేమ బోర్డు కార్మికులకి అండగా ఉంటుందన్నారు. అపార్ట్మెంట్ వాచ్‌మెన్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి రామకృష్ణ, నరసింహారావు మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాల నుంచి ఒంగోలులో వివిధ అపార్ట్మెంట్లలో వాచ్మెన్‌గా పనిచేస్తున్న మాకు ఎటువంటి ఆధారం లేదన్నారు. వివిధ కార్పొరేషన్‌ల ద్వారా మాకు ఎటువంటి సహాయం అందడం లేదన్నారు. ఒంగోలు నగరంలో 1000 మంది అపార్ట్మెంట్లలో వాచ్మెన్‌లుగా పనిచేస్తున్న ఎవరికి కూడా సొంత నివాస గృహాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక ప్రభుత్వం మా యందు దయవుంచి మా కార్మికులకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అదే విధంగా అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. కార్పొరేషన్ ద్వారా మమ్మల్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాచ్‌మెన్‌ల సంఘం సీనియర్ నాయకులు ఉల్లగంటి వెంకటేశ్వర్లు, నాయకులు వినుకొండ పాపారావు, స్వర్ణ రమేష్, జటావత్ నాయక్, అంజి, వెంకటేష్, మాట రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 15)

పొదిలి నగర పంచాయతీలో కార్మికుల సమస్యలు పరిష్కరించి వారికి రావలసిన సౌకర్యాలు అందేందుకు కృషి చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నర్రా వెంకటేశ్వరరెడ్డి కోరారు. నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులును సోమవారం మర్యాదపూర్వకంగా కార్మిక సంఘాల నాయకులతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగర పంచాయతీలో చనిపోయిన నలుగురు కుటుంబాలకు పరిహారం చెల్లించే విషయంపై చర్చించారు. అదేవిధంగా మేజర్ పంచాయతీ నుంచి నగర పంచాయతీగా మారిన నేపథ్యంలో పెరిగిన జనాభా, విస్తీర్ణం మేరకు కార్మికుల సంఖ్య పెంచాలని కోరారు. పదవీ విరమణ చేసిన, చనిపోయిన కార్మికుల వల్ల ప్రస్తుత కార్మికుల పై పని ఒత్తిడి అధికంగా ఉందని అదనపు కార్మికులను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ చనిపోయిన కుటుంబాలకు పరిహారం చెల్లింపుల కోసం ఫైల్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో నడుస్తుందన్నారు. ఒక వారంలోగా వారికి పరిహారం అందిస్తామన్నారు. పట్టణంలో పారిశుద్ధ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామని, కార్మికుల సంఖ్య పెంచేందుకు జిల్లా స్థాయిలో కమిటీకి నివేదిక ఇస్తామన్నారు. ఆర్థిక సమస్యలు అధిగమించేందుకు బకాయిల వస్తువులకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటి మండల కార్యదర్శి బండి కోటేశ్వరరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నగేష్, కెవి నరసింహం, రాజయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## మేత ధరలు తగ్గించాలి ఆక్వా రైతుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)


మేత ధరలు తగ్గించాలని కోరుతూ ఆక్వా రైతుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఒంగోలులోని జిల్లా మత్స్యశాఖ కార్యాలయం ఎదుట రొయ్యల రైతులు ఆందోళనకు దిగారు. అనంతరం ర్యాలీగా కలెక్టరేట్ వద్ద వెళ్లి అక్కడ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎపిలో రొయ్యల ఫీడ్ ధరలను అనుమతి లేకుండా ఆప్సడ చట్టాన్ని ధిక్కరించి పెంచిన కంపెనీలపై చర్యలు తీసుకుని, పెంచిన ఫీడ్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఒక్క ప్రకాశం జిల్లాలోనే 13 వేల ఎకరాలలో రైతులు రొయ్యలు పండిస్తున్నారు. ప్రస్తుతం రొయ్యల సాగులో ఉపయోగించే ఫీడ్ ధరలను కొన్ని కంపెనీలు ప్రభుత్వ అనుమతి లేకుండా కేజీకి టైగర్ ఫీడ్ 10 రూపాయల 70 పైసలు, వెనామీ ఫీడ్ 8 రూపాయల 40 పైసలు పెంచాయి. ఈ పాటికే గత ఫిబ్రవరి నెలలో కేజికి 4 రూపాయలు పెంచారు. ప్రస్తుతం 12 రూపాయల పెంచిన ధరలతో కేజీ రొయ్యలు పండించడానికి రైతులపై టైగర్ రొయ్యలకు 40 రూపాయలు, వెనమీ రొయ్యల 5-00 లు ఉత్పత్తి ఖర్చులు అదనంగా పెరిగాయి. దీని ప్రభావం రైతులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతోంది. ఇప్పటికే రొయ్యల మార్కెట్ ధరలు స్థిరంగా లేకపోవడం, కెమికల్ ధరలు, ఫీడ్ ధరలు పెరగడం వంటి కారణాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిలో ఫీడ్ కంపెనీలు తరచుగా ధరలు పెంచడం వల్ల రొయ్యల సాగు చేయడం చాలా కష్టంగా మారింది. ధరల పెంపుపై రైతులు నష్టపోతున్నారు. ఈ పరిస్థితుల్లో అనుమతి లేకుండా పెంచిన ఫీడ్ ధరలను తగ్గించే విధంగా ప్రభుత్వం కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ఆక్వారైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆరోగ్యభాగ్యానికి నిత్య యోగానే ఉత్తమ మార్గం

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**


(షణ్ముఖ వెలుగు, కొత్తపట్నం, జూన్ 15)

ఆరోగ్యభాగ్యానికి నిత్య యోగానే ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ప్రతి ఒక్కరూ చిన్ననాటి నుండే యోగా సాధన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో జరుగుతున్న యోగ సాధనలో భాగంగా సోమవారం కొత్తపట్నం మండలం పల్లెపాలెం బీచ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్యలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ పంచభూతాల సంగమ ప్రాంతంలో ఉత్సాహంగా వారు యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనదేశంలో పుట్టి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన గొప్ప కళ యోగా అన్నారు. ప్రజలందరి ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం 'యోగాంధ్ర' కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయన్నారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతమైన పల్లెపాలెం బీచ్‌లో యోగా కార్యక్రమం నిర్వహించడం పర్యాటకానికి, ఆరోగ్యానికి రెండింటికీ మంచిదని అభిప్రాయపడ్డారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో యోగా సాధన అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య, సంతోష, సంపన్నవంతమైన రాష్ట్ర ఆవిష్కరణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అందరూ యోగా సాధన చేయాలన్నారు. సీతారామయ్య మాట్లాడుతూ జీవనశైలిని మార్చుకోవటం ద్వారా దీర్ఘాయువును, ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. దీనికి యోగా సాధన అత్యుత్తమమని చెప్పారు. పతంజలి యోగా సంస్థ నిపుణుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి తేళ్ల రవికుమార్, యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ భీమ్ నాథ్, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, 500 మందికి పైగా విద్యార్థులు, స్థానిక ప్రజలు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.









## సాహితీ జగత్తులో మహోన్నత శిఖరాలు శ్రీశ్రీ, నాగభైరవలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)

స్థానిక ఒంగోలులోని హౌసింగ్ బోర్డు కాలనీలోని నరసం కార్యాలయం నందు సోమవారం సాయంత్రం నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం), కళామిత్ర మండలి (తెలుగు లోగిలి) జాతీయ సంస్థల సంయుక్త నిర్వహణలో మహాకవి శ్రీశ్రీ 43వ జాతీయకవి డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు 18వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సభకు నరసం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు తేళ్ళ అరుణ అధ్యక్ష వహించి మాట్లాడుతూ ఓ వ్యక్తి కాదు-ఒక మహాశక్తి అని, శ్రీశ్రీ అంటే పరిచయం లేని తెలుగువారుండరని, సాహిత్య చరిత్రలో మర్చిపోలేని గొప్ప అభ్యుదయ కవి శ్రీ శ్రీ అయితే ఎందరో యువకులకు మార్గదర్శకులై, స్ఫూర్తి నింపి వారి భుజంతట్టి ప్రోత్సహించిన జాతీయ కవి నాగభైరవని పేర్కొంటూ ఒకరు "మహాప్రస్థానం" కావ్యంతో ,మరోకరు "కవనవిజయం" రూపకంతో సంచలనాలను సృష్టించారని పేర్కొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ మహాకవిగా హేతువాదిగా, నాస్తికుడుగా, విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించి, తన రచనల ద్వారా అత్యంత ప్రజాదరణ పొందిన వాడు శ్రీశ్రీ అని, జాతీయ కవిగా, సాహితీవేత్తగా, సినిమా మాటల రచయితగా, సంప్రదాయ ఛందో కవితా రచనల్లోనూ అందె వేసిన చేయిగా సమాజ శ్రేయస్సును కోరుతూ రచనలు చేసిన వ్యక్తి డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు అని తెలిపారు. కళామిత్ర మండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు మాట్లాడుతూ సమాజాన్ని ప్రశ్నించండి, మార్పు కోసం పోరాడండి అంటూ బానిస బతుకుల గొంతుకగా మారి ప్రజల జీవితాన్ని, వారి బాధలను, పోరాటాన్ని కవిత్వంలో ప్రతిబింబింపజేసిన మహానుభావుడు శ్రీశ్రీ ఐతే స్పష్టత, సమగ్రత, సుందరత, సజీవతల మేలు కలయికే నాగభైరవ సాహిత్యమని తెలియజేశారు. శ్రీశ్రీగా ప్రసిద్ధి చెందిన శ్రీరంగం శ్రీనివాసరావు ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రను తన కవిత్వంతో శాసించిన యుగపురుషుడని నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి తెలిపారు. శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ పలు పద్య, గద్య కావ్యాలతో పాటు కొన్ని రూపకాలను, సినిమాలకు కథలను, సంభాషణలను, పాటలను రాసి తెలుగు సాహిత్యాన్ని పండించిన కృషీవలుడు నాగభైరవ అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో "తెలికా" ఉద్యమ ప్రచారకురాలైన మానేపల్లి సూర్య కుమారి ప్రముఖ కవి యువి రత్నం, వి ఝాన్సీ దుర్గ, బీరం అరుణ, మిడసల మల్లిఖార్జునరావు, గుంటూరు సత్యనారాయణ, కె యస్‌వి ప్రసాద్, కోవెలకుంట్ల బాలకోటయ్య, ఒరుగంటి ప్రసాద్, తదితరులు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. సభకు ముందు శ్రీశ్రీ, నాగభైరవల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# బలహీన వర్గాల పై ప్రత్యేక దృష్టి ఎస్సీ, ఎస్టీ ప్రజల స్పెషల్ గ్రీవెన్సులో కలెక్టర్

### ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్‌కు 119 అర్జీలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)

ప్రజా సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహణకు శ్రీకారం చుట్టారు. సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ మాధురి, ఆర్‌డిఓ చంద్రశేఖర్ నాయుడు, డిపిఓ వెంకటేశ్వరరావులతో కలిసి ఆయా వర్గాల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. తమ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించాలని ఎస్సీ, ఎస్టీ ప్రజలు కోరిన నేపథ్యంలో ప్రతి నెలా మూడో సోమవారం వీరికోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ప్రస్తుతం వచ్చిన 119 అర్జీలపై ఎస్సీ, ఎస్టీ శాఖల అధికారులు మరింత దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.







# కందుకూరు సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

**పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, విచారణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి**

**మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి**

**నేరాలు నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, ట్రాఫిక్ లపై ప్రత్యేక దృష్టి సారించాలి**





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 15)

కందుకూరు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు పై, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, చట్టాల సమర్థవంతమైన అమలు అంశాలపై జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు సోమవారం డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ, సీఐలు, ఎస్ఐలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల పరిష్కారం, కొత్త చట్ట అమలు చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి చేపట్టిన చర్యలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పాత కేసులపై ప్రత్యేక దృష్టి సారించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే గంజాయి, ఇతర మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి కేసుల నమోదులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పేకాట, కోడి పందాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ప్రజా ప్రశాంతతకు భంగం కలిగించే అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

-పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, వారిని బైండ్ ఓవర్ చేయాలనీ, బైండవర్ ఉల్లఘించిన వారిపై తగ్గు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ ,డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. అలాగే ప్రతి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా మహిళా, పిల్లలు భద్రత, సైబర్ నేరాలు,రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, చట్టాలు, శిక్షలపై అవగాహన వంటి అంశాలపై ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా కుంభాకార దర్పణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్వీస్ రోడ్డు నుండి జాతీయ రహదారిపై ప్రవేశించే సమయంలో తప్పనిసరిగా వాహనాన్ని ఆపి, ఇరువైపులా పరిశీలించి తర్వాత మాత్రమే ముందుకు సాగాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవ్ చేసే వారు సీట్ బెల్ట్ ధరించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదమని, ఇది మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని హెచ్చరించారు. కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, కేసుల దర్యాప్తు మరియు రికార్డుల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. కందుకూరు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో కేసులు, ప్రాపర్టీ, మిస్సింగ్ కేసుల దర్యాప్తు, స్టేషన్ రికార్డుల నిర్వహణ సంతృప్తికరంగా ఉందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు నేర నియంత్రణలో మరింత ఫలితాలు సాధించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డిఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, ఎస్బి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్ దేవప్రభాకర్, కందుకూరు సీఐ అన్వర్ బాషా, గుడ్లూరు సీఐ నరేష్ కుమార్, ఒంగోలు రూరల్ సిఐ శేషగిరిరావు, దర్శి సీఐ రామారావు, కొండేపి సీఐ రమణయ్య, సబ్ డివిజన్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ‘ స్టాప్ డయేరియా ’ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలి

**కలెక్టర్ పి రాజాబాబు**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)

జిల్లాలో ‘ స్టాప్ డయేరియా ’ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు. దీనికి సంబంధించిన పోస్టరును సోమవారం ‘ మీకోసం ’ కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలు ఎవరూ డయేరియాతో మరణించకూడదని, లైన్ డిపార్ట్మెంట్ సమిష్టిగా పనిచేసి ఈ కార్యక్రమును విజవంతము చేయవలెనని ఆదేశించారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రములు, పాఠశాలలు యందు పిలల్లకు, ప్రజలకు వ్యక్తిగత పరిశ్రుభ్రత, చేతులు పరిశ్రుభ్రముగా ఉంచుకొను విధానము ప్రజలకు డెమో చేసి తెలుపవలెనని తెలిపినారు. ఓఆర్ఎస్ ద్రవము తయారు చేయువిధానమును ప్రజలకు తెలియ చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి టి వెంకటేశ్వర్లు, డాక్టర్ కమలశ్రీ జిల్లా వ్యాధి నివారణ టీకాల అధికారి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని అందరు లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు స్టాప్ డయేరియా ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.

**పరిశుభ్రతతో ‘స్టాప్ డయేరియా’ :** పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపే వ్యాధి అజాగ్రత్తగా ఉంటే మూత్రపిండాలకు ప్రమాదం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాహాధికారి తెలిపారు. నేటి నుంచి అనగా జూన్ 16 నుంచి జులై 30 వరకు నివారణ కార్యక్రమాలు జరుగుతాయిఅని తెలిపారు. వర్షాకాలం మొదలు లైంది. కావున డయేరియా ముప్పు పొంచి ఉంటుంది. ప్రధానంగా కలుషిత నీరు, కలుషిత ఆహారము తీసుకోవడం వల్ల అతిసారం ప్రబలే అవకాశం ఉంది. ఈ వ్యాధి పిల్లల పై మరింత ప్రభావం చూపుతుంది. దీని పై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు సోమవారం నుంచి ప్రజారోగ్య విభాగం ‘స్టాప్ డయేరియా’ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. జులై చివరి వరకు ఇది కొనసాగుతుంది. ఇందులోభాగంగా శిబిరాలను నిర్వహిస్తారు. ఐదేళ్లలోపు పిల్లలున్న ఇళ్లలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు రెండేసి చొప్పున ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయనున్నారు. అన్ని ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ కార్నర్లు ఏర్పాటు చేయవలెను. అంగన్వాడీ కేంద్రములు, పాఠశాలల్లో వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని టీచర్లు పిల్లలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. డయేరియా బారినపడిన వారికి అనేక సార్లు నీళ్ల విరేచనాలు, వాంతులు అవుతుంటాయి. దీంతో ఎంత శాతం నీరు శరీరం నుంచి బయటకు వెళ్లిపోతుందో అంత శాతం నీటిని ఓఆర్ఎస్ రూపంలో వెనువెంటనే అందించాలని, లేకపోతే మూత్రపిండాలు విఫలమయ్యే ప్రమాదం పొంచి ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు. డయేరియా లక్షణాలు వాంతులతో మొదలవు తాయి. రెండో రోజు విరేచనాలు అవుతాయి. 5-7 రోజులు విరేచనాలయ్యే అవకాశం ఉంది. వ్యాధి బారినపడిన వారికి శరీరం కోల్పోయిన నీటికి సమానంగా ద్రావణాన్ని అందించాలి. సొంతంగా యాంటీబయో టిక్ మందులను వాడకూడదు. వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి తెలిపారు.

# యర్రగొండపాలెంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై సభ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)

రెండేళ్ల సుపరిపాలన విజయోత్సవ కార్యక్రమంలో యర్రగొండపాలెంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఉద్దేశించి గూడూరి ఎరిక్షన్ బాబు ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన దిశగా ముందుకు నడిపిస్తూ నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడు విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 2 సంవత్సరాల సుపరిపాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా యర్రగొండపాలెం పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ఎదురుగా విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత హాజరై ప్రభుత్వ పనితీరు పై తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్యం, ఉపాధి, మహిళా సాధికారత వంటి అనేక రంగాల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. “సంక్షేమం ప్రజలకు భరోసా ఇస్తే, అభివృద్ధి భావితరాలకు బంగారు భవిష్యత్తును నిర్మిస్తుంది” అనే దృక్పథంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇది కేవలం రెండేళ్ల విజయోత్సవం మాత్రమే కాదు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పాలనకు లభించిన గుర్తింపని అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజల సంక్షేమమే తన ధ్యేయం అని అన్నారు. చివరగా రాష్ట్రాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య, యువత, ఉపాధి రంగాల్లో విశేష కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలందిస్తామని హామీ ఇచ్చారు.



## ప్రైవేటు పాఠశాలల ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

**డీఈఓకు విద్యార్థి సంఘాల వినతి**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)

ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు నియంత్రణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని, వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను పాఠశాల నోటీసు బోర్డుల్లో బహిరంగంగా ప్రదర్శించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. పాఠశాల ఆవరణలో పుస్తకాలు, యూనిఫార్ములు, ఇతర విద్యా సామగ్రి విక్రయాలను నిలిపివేయాలని కోరారు. అలాగే విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకర్షించే విధంగా పాఠశాల పేర్ల చివర “టెక్నో”, “ఒలింపియాడ్” వంటి పదాలను వినియోగించడం నిలిపివేయాలని, ఇటువంటి పేర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫార్ములు, ఇతర విద్యా సామగ్రి విక్రయాలు కొనసాగితే ఆయా విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. వినతిపత్రంపై స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలలకు నిబంధనల అమలుపై నోటీసులు జారీ చేస్తామని, ఫీజుల వివరాలను నోటీసు బోర్డుల్లో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీఈఓకు వినతిపత్రం సమర్పించిన వారిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కే విజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్, పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన నేరస్తుడికి 30 రోజుల రిమాండ్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 15)

బైండోవర్ బాండ్ నిబంధనలను ఉల్లంఘించిన స్టూవర్టుపురం గ్రామానికి చెందిన మాదిగాని రామచంద్ర కుమార్ అలియాస్ పప్పుకు 30 రోజుల రిమాండ్ విధిస్తూ బాపట్ల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే రూ.2 లక్షల జరిమానా విధించారు. వెదుళ్లపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది సోమవారం అతడిని అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరుపరచగా ఈ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి. జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం రామచంద్ర కుమార్ పై మొత్తం ఏడు కేసులు నమోదై ఉన్నాయి. గతంలో బైండోవర్ చేసినప్పటికీ నిబంధనలు ఉల్లంఘించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. దీంతో అతడిపై చట్టపరమైన చర్యలు చేపట్టి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే పీడీ చట్టం కింద చర్యలు కూడా చేపడతామని హెచ్చరించారు. నేర కార్యకలాపాల సమాచారం ఉంటే ప్రజలు 112 టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియజేసి పోలీసులకు సహకరించాలని కోరారు.

## హన్స్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 15)

మార్కాపురం జిల్లా ఐటీడీపీ అధ్యక్షులు గిద్దలూరి శ్రీకాంత్ కుమారుడు హన్స్ జన్మదిన వేడుకలు పొదిలి పట్టణంలోని వారి నివాస గృహంలో ఘనంగా కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి హాజరై చిన్నారి హన్స్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారని ఆశీర్వదించి ఉజ్వల భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం గిద్దలూరి శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి, కుటుంబానికి తమ శుభాభినందనలు తెలియజేశారు. ఈ వేడుకలో వరికుంట్ల నిరంజన్, శ్రీకాంత్ సోదరుడు ప్రశాంత్, కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## దుస్తులు, పుస్తకాల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, జూన్ 15)
మండలంలోని కందులూరులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సర్వేపల్లి విద్యా మిత్రకిట్‌లో భాగంగా టెక్స్ట్ పుస్తకాలు, నోట్స్‌లు, దుస్తులను స్థానిక పెద్దలైన దామచర్ల బసవయ్య, మన్నం వెంకయ్యలు అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద దామచర్ల బసవయ్య మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం చాలా ఖర్చు పెడుతుందని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కలిగిస్తుందని వాటిని వినియోగించుకొని చక్కగా విద్యను అభ్యసించి గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. మన్నం వెంకయ్య గారు మాట్లాడుతూ పాఠశాల ఉన్నత పాఠశాలగా రూపుదిద్దుకున్న సందర్భంగా విద్యార్థులను తీర్చిదిద్దడం లో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని గ్రామంలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాలని గ్రామస్తులంతా కూడా బడిఈడు గల బాలబాలికలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు, ఎస్ఎంసి చైర్మన్ కెవి రజిని, పాఠశాల ఉపాధ్యాయులు పి కృష్ణారెడ్డి, సిహెచ్ శ్రావణ్ కుమార్, పి రవిశంకర్, కె భాస్కర్, టి పద్మావతి, వి విజయలక్ష్మి, బి సుభాషిని, డి మాధవి, సుందరి, తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ కు 238 అర్జీలు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 15)
మార్కాపురం కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 238 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెవెన్యూ కు సంబంధించి 159, ఇతర సమస్యలపై 79 అర్జీలు వచ్చాయని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమాల్లో రెవెన్యూ సంస్థలపైనే ఎక్కువ అర్జీలు వస్తున్నాయని వీటి పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం మంచి పద్ధతి కాదన్నారు. సాధ్యమైనంతవరకు పరిష్కారమయ్యే వాటిని నిర్లక్ష్యం చేయకుండా వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అర్జీదారులను పదేపదే తిప్పుకోవడం ఏ మాత్రం మంచి పద్ధతి కాదన్నారు. ఇకనుంచి పద్ధతి మార్చుకొని రెవెన్యూ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, కనిగిరి ఆర్డిఓ అజయ్ కుమార్, కంభం ఎస్‌డిసి సత్యనారాయణ, హౌసింగ్ పీడీ మోహన్‌రావు, జిల్లా మైనింగ్ అధికారి రవిప్రసాద్, జిల్లా రవాణా శాఖ అధికారి రాంబాబు, ఐసిడిఎస్ ఇంచార్జి పీడి పద్మావతి, జిల్లా వ్యవసాయ శాఖ ఇన్చార్జి అధికారి బాలాజీ నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 15)
వర్జినియా పొగాకు అమ్మకాలు ప్రారంభమై 60 రోజులు దాటింది. నేటికీ 10 శాతం పొగాకు మాత్రమే కొనుగోలు చేశారు. మిగిలిన పొగాకు అమ్మటానికి ఇంకెన్ని నెలలు పడుతుందో అర్థం కావడం లేదని జిల్లా సిపిఎం పార్టీ సభ్యులు కేజీ మస్తాన్ తెలిపారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం సమీపంలో సోమవారం పొగాకు రైతులకు పొగాకు కొనుగోలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 1000 కోట్ల కేటాయించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. మస్తాన్ మాట్లాడుతూ వ్యవసాయ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో గిట్టుబాటు ధర కోసం రైతులు ఆందోళన బాట పట్టారని తెలిపారు. రైతులు పట్ల ఈ ప్రభుత్వాలకు ఎంత శ్రద్ధ ఉన్నదో అర్థమవుతుందని అన్నారు. ఈనెల 19వ తేదీ ఒంగోలులో పొగాకు రైతులు గిట్టుబాటు ధర కోసం ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్నారని పొగాకు రైతులు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పల్లపోతు సురేంద్ర, తాటి ఎలమంద తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరుల పై దాడి చేసిన అగ్రకులస్తులను వెంటనే అరెస్టు చేయాలి

కేసును తప్పుదోవ పట్టిస్తున్న సీఐ శేషగిరిరావును వెంటనే విధుల నుండి తొలగించాలి

ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బీసీ రక్షణ చట్టాన్ని అమల్లోకి తేవాలి

ఒంగోలు కలెక్టరేట్ వద్ద అర్థనగ్న ప్రదర్శన

బిసి నాయకుల డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)
ఈ నెల 7వ తేదీన జిల్లాలోని ఈదుముడి గ్రామంలో గొర్రెలు మేపుకుంటున్న యాదవుల యువకులపై విచక్షణ రహితంగా దాడి చేసిన అగ్రకులస్తుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, కేసును తప్పు దోవ పట్టిస్తున్న సీఐ సాంబశివరావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈదుముడి ఘటనకు నిరసనగా సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట బీసీ జేఏసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజా సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా 139 బీసీ కులాల జేఏసీ నాయకులు మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ గొర్రెల కాపర్ల పై అగ్రకులాలకు వ్యక్తులు చేసిన దాడిలో మధు, అనిల్ అనే ఇద్దరు గొర్రెలు కాపర్లు తీవ్ర గాయాలకు గురై ఆసుపత్రి పాలయ్యారని పేర్కొన్నారు. వీరు నాగులపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఉప్పల సుబ్బారావు, ఉప్పల వెంకటేశ్వర్లు, అంకినీడు, కావూరి నాగార్జున, ఉప్పల సుబ్రహ్మణ్యం, బాచిన రంగారావు, ఉప్పల వెంకట్రావు, ఉప్పల ప్రసాదులపై ఏటువంటి చర్యలు తీసుకోకపోగా, అగ్రకులాల వారికి కొమ్ముకాస్తూ సీఐ శేషగిరిరావు కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గొర్రెలను చెల్లాచెదురు చేయడమే కాకుండా, కాళ్లతో పదేపదే తంతు, గొల్ల నా కొడకల్లారా వంటి అసభ్య పదాలతో దూషించారని ఆరోపించారు. ఇప్పటికీ కొన్ని గొర్రెలు కనిపించకుండా పోయాయని పేర్కొన్నారు. వెంటనే గొర్రెల కాపర్లపై దాడి చేసిన అగ్రకులాలకు చెందిన వ్యక్తులను అరెస్ట్ చేయాలని, దాడి చేసిన వారికి కొమ్ముకాస్తున్న సీఐపై చర్యలు తీసుకోవాలని మిరియం డిమాండ్ చేశారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బోట్ల సుబ్బారావు



మాట్లాడుతూ వెంటనే గొర్రెల కాపర్లపై దాడి చేసిన అగ్రకుల దుర్మార్గులను అరెస్టు చేయాలని, గొర్రెల కాపుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, బాధితులకు నష్ట పరిహారం ఇవ్వాలని, ఏకపక్షంగా వ్యవహరిస్తున్న సిఐ శేషగిరిరావును వెంటనే సస్పెండ్ చేయాలని, ఈదుముడి గ్రామంలో అన్యాక్రాంతమైన మేత భూములను వెలికి తీసి గొర్రెల కాపరులకు, పశుపోషకులకు హక్కు కల్పించాలని, 50 సంవత్సరాలు నిండిన గొర్రెల కాపరులకు, పసుపు పోషకులకు రూ. 6 వేలు పింఛన్ ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన బీసీ రక్షణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా హరి యాదవ్, అఖిలభారత యాదవ్ మహాసభ రాష్ట్ర కన్వీనర్ బోట్ల రామారావు, పి ఎల్ పి యాదవ్, అఖిలభారత యాదవ్ మహాసభ పిఎసి చైర్మన్ కొలుసు మోహన్ యాదవ్, బీసీ రాష్ట్ర నాయకులు యనమల నాగార్జున యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు లాకా వెంగళరావు, హైకోర్టు అడ్వకేట్ వీరు యాదవ్, బీసీవై పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు మీసాల సామ్రాజ్యం నర్రావుల శ్రీనివాసరావు, బీసీవై నాయకులు తోకల వెంకటరమణ, రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి యాదవ్, యాదవ సంఘం జాతీయ నాయకురాలు కాకు ఉమ్మమ్మ యాదవ్, కోటి యాదవ్, సిపిఐ నాయకులు ఆదినారాయణ, తాడిపర్తి వెంకటస్వామి, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్, జిహెచ్పీఎస్ నాయకులు పేరం సత్యం, గొర్రెల సంఘం నాయకులు తిరుపతిరావు, అక్కి సాంబయ్య, ఆదిశేషు, దూల అప్పారావు కొల్లిబోయిన నాగేశ్వరరావు, పెద్దన్న, బక్క ముంతల సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం

కందుకూరులో ప్రత్యేక 'పోలీస్ మీకోసం' కార్యక్రమంలో

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

ప్రజలకు మరింత చేరువవుతున్న పోలీస్ సేవలు

ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి ప్రత్యేక వేదిక

మీ కోసం కార్యక్రమానికి 34 ఫిర్యాదులు








(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 15)
ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కారించాలని, ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, పోలీస్ అధికారులు సోమవారం కందుకూరు డిఎస్పీ కార్యాలయ ఆవరణలోని 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు, ఇతర ప్రాంతాల నుండి వివిధ సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను ఎస్పీ స్వీకరించారు. ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యల పూర్తి వివరాలను తెలుసుకున్నారు. వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాఫిర్యాదుల పట్ల నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కావున ఆ పిర్యాదులపై తీసుకున్న చర్యలపై కూడా నివేదిక అందించాలన్నారు. పోలీస్‌శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు పోలీస్ వ్యవస్థను ప్రజలకు చేరువ చేసే లక్ష్యంతో ప్రత్యేక పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కందుకూరు మరియు పరిసర ప్రాంతాల ప్రజలు, ప్రజలు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు వారి సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాల నుండి వ్యయప్రయాసలు పడి ఒంగోలులోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి రాకుండా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ప్రతి సోమవారం ఆల్టర్నేట్‌గా ప్రకాశం, మార్కాపురం జిల్లాలో ఒక్కొక్క సబ్ డివిజన్‌లో కూడా ప్రత్యేక మీకోసం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వాటిపై సమగ్ర విచారణ చేపట్టి చట్టపరిధిలో సత్వర పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక మీకోసం కార్యక్రమంలో కుటుంబ కలహాలు, చీటింగ్, భర్త, అత్తారింటి వేదింపులు, భూ, ఆస్థి వివాదాలు, ఇతర సమస్యల పై పిర్యాదులు అందాయి. అదే విధంగా సోమవారం ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీధర్ నిర్వహించిన మీకోసం కార్యక్రమంకు 62 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో కందుకూరు డిఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, కందుకూరు సీఐ అన్వర్ బాషా, గుడ్లూరు సీఐ నరేష్ కుమార్, ఒంగోలు రూరల్ సిఐ శేషగిరిరావు, దర్శి సీఐ రామారావు, కొండేపి సీఐ రమణయ్య, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సంతృప్తే లక్ష్యంగా వారి అర్జీలను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)
ప్రజల సంతృప్తే లక్ష్యంగా వారి అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన ' మీకోసం ' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ మాధురి, డిపిఓ వెంకటేశ్వరరావు, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ శాంతిలక్ష్మిలతో కలసి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 275 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అర్జీలను సకాలంలో, సహేతుకంగా పరిష్కరించాలన్నారు. అర్జీలను పరిష్కరించలేని పక్షంలో అందుకుగల కారణాలను కూడా ప్రజలకు వివరించాలని చెప్పారు. తరచూ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని, పునరావృతం అవుతున్న అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులందరూ తమ లాగ్ ఇన్ లో పెండింగ్ ఉన్న అర్జీలను ప్రతిరోజూ పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ప్రతి సోమవారం కలెక్టరేట్ తో పాటు పల్లెనిద్ర, నియోజకవర్గస్థాయి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాల్లో వస్తున్న అర్జీలకు అధిక ప్రాధాన్యమిచ్చి పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఎస్సీ కార్పొరేషన్ భూముల్ని 22ఏ నుండి తొలగించని ఎస్సీ కార్పొరేషన్ ఈడీని సస్పెండ్ చేయాలి

- కలెక్టరేట్ ముందు దళితనేత నీలం ఆధ్వర్యంలో ఆందోళన
- ఎస్సీ, ఎస్టీ స్పెషల్ గ్రీవెన్స్ సెల్లో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు
- ఈడీని పిలిచి భూ కొనుగోలు ఫైల్స్ తన ముందు ఉంచాలని ఆదేశం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 15)

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వము కొనిచ్చిన భూములను రుణమాఫీ చేసి తిరిగి ఎస్సీలకు రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వం జీవో నెంబర్ 51 విడుదల చేసి మూడు సంవత్సరములు దాటిన ఎస్సీలకు భూములు రిజిస్ట్రేషన్ చేయకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీని సస్పెండ్ చేయాలని దళితనేత నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకము ద్వారా భూములు ఇచ్చిన వారికి రుణమాఫీ చేస్తూ ప్రభుత్వం 2023లో జీవో నెంబర్ 51 విడుదల చేసిందన్నారు. కానీ అప్పటినుండి భూ హక్కు కలిగిన ఎస్సీ మహిళలకు సబ్ రిజిస్టర్ ఆఫీసులో ప్రొ హిబిటెడ్ లిస్టు 22ఏలో ఉన్న భూములను రికార్డు నుండి తొలగించ వలసి ఉందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జీఓ నెంబర్ 51 ను అమలు చేయటానికి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్కు ఫైల్ పంపవలసి ఉంటుందన్నారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా రిజిస్టార్ సంబంధిత సబ్ రిజిస్టర్లకు ఆదేశాలు జారీ చేస్తారన్నారు. జిల్లా సబ్ రిజిస్టర్ మాఫీ అయినా ఎస్సీ లబ్ధిదారుల వివరాలు సంబంధిత తహసీల్దార్లకు పంపి పాస్ పుస్తకాలు ఇచ్చి ఆన్లైన్ చేయవలసి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చిన్న రాముడు జీఓ నెంబర్ 51 ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారన్నారు. కానీ రాష్ట్రంలోని సాక్షాత్తు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రకాశం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ లోనే ఎస్సీ మహిళలకు ఎస్సీ కార్పొరేషన్ జీవో నెంబర్ 51 అమలు కాలేదు అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సంబంధం లేని జీవోలు చెబుతూ కొన్నిచోట్ల 22ఏ కందుకూరు లోని 57 మంది ఎస్సీ మాదిగ మహిళలకు 57 ఎకరాలు ఒకసారి తీసివేసి మరల మాదిగలు బాగుపడకూడదు అనే ఉద్దేశంతో మరల 22ఏ లో అక్రమంగా పెట్టారన్నారు. నెల్లూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ నుండి రికార్డులు రాలేదని కందుకూరు సబ్ కలెక్టరేట్ నుండి రిపోర్టులు రాలేదని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్ వేధిస్తున్నాడన్నారు. అలాగే పూర్వపు ప్రకాశం జిల్లా కారంచేడు గ్రామానికి చెందిన 13 మంది ఎస్సీ మహిళల భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన చీరాల సబ్ రిజిస్టర్ పై కేసు పెట్టకుండా 2023లో మరల ఎస్సీ మహిళలకు రిజిస్ట్రేషన్ చేశారన్నారు. మూడేళ్ల నుండి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్ చీరాల ఆర్డీవో కారంచేడు ఎమ్మార్వో బాపట్ల జిల్లా రిజిస్టర్ రిపోర్టులు పేరిట జీఓ నెంబర్ 51 అమలు చేయకుండా భూములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూస్వాములతో కుమ్మక్కై అయ్యాడన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఈ సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీన నోట్ ఆర్డర్స్ ఇచ్చిన సంబంధం లేని రెవెన్యూ జీఓ2 ను జత చేసి జాయింట్ కమిటీ పేరిట సాగదీస్తున్నాడన్నారు. తదనంతరం ఎస్సీ ఎస్టీ గ్రీవెన్స్ సెల్ మొదటిసారి నిర్వహిస్తున్న ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసి ఎస్సీ కార్పొరేషన్ భూమి కొనుగోలు పథకం తిరిగి బాధితులకు ఇచ్చే జీఓ నెంబర్ 51, సంబంధిత జీవోలు పూర్వపు కలెక్టర్ దినేష్ కుమార్ ఇచ్చిన సర్కులర్లు కలెక్టర్కు ఇవ్వగా వెంటనే ఎస్సీ కార్పొరేషన్ ఈడీని పిలిపించి ఫైల్స్ తనకు సర్క్యులేట్ చేయాలని ఎస్సీ కార్పొ రేషన్ ఈడీని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య కార్యదర్శి కాకుమాను ర మాదిగ పరిరక్షణ సమితి పత్రా బంగారం, మాలసభ కన్వీనర్ మేడికొండ మురళి, కందు కూరు సామాజిక ఉద్యమకారులు పాలేటి కోటేశ్వరరావు, కాకుమాను అయ్యన్న, తదితరులు పాల్గొన్నారు.




## తన భూమిని అక్రమంగా ఆన్లైన్ చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 15)

తన భూమిని తనకు తెలియకుండా ఇతరుల పేరుతో అక్రమంగా ఆన్లైన్ చేసిన తహసిల్దార్ కెవి ప్రసాద్ పై తగిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని సిఎస్పురం మండలం బొంతవారి పల్లి గ్రామానికి చెందిన దుగ్గా రఘురామిరెడ్డి కోరారు. రఘురామి రెడ్డి తన కుమారుడు హర్షవర్ధన్రెడ్డితో కలిసి సోమవారం పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీతకు అర్జీ సమర్పించారు. తన పూర్వీకుల నుంచి తనకు సంక్రమించి తన పేరుతో ఆన్లైన్ లో ఉన్న భూమిని ఇటీవల తనకు తెలియకుండా తహసిల్దార్ కె వి ప్రసాద్ సహకారంతో కనిగిరి ఫుడ్ ఇన్స్పెక్టర్ వాడా మనోహర్రెడ్డి తన చెల్లెలు సరళ రాజశేఖర్రెడ్డి పేరుతో, మనోహర్రెడ్డి బంధువులు దుగ్గా చలామారెడ్డి, దుగ్గా కోనారెడ్డిల పేరుతో ఆన్ లైన్ చేసినట్లు దుగ్గా రఘురామిరెడ్డి, దుగ్గా హర్షవర్ధన్రెడ్డిలు ఆరోపించారు. ఈ విషయం పై కనిగిరి ఆర్డీఓ కార్యాలయంలో కూడా అర్జీ అందజేసినట్లు తెలిపారు. ఈ విషయం పై ఇప్పటి వరకు మూడు సార్లు పిజిఆర్ఎస్లో కలెక్టర్ను కలిసి అర్జీలు అందజేసినట్లు వారు చెప్పారు. తనకు సంబంధించిన భూమిని తన వారి పేరుతో అక్రమంగా ఆన్లైన్ చేయించుకున్న కనిగిరి ఫుడ్ ఇన్స్పెక్టర్ వాడా మనోహర్రెడ్డి పైన, అతనికి సహకరించి అక్రమాలకు పాల్పడిన పూర్వ తహసీల్దార్ కెవి ప్రసాద్ పైన తగిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని రఘురామిరెడ్డి వేడుకున్నారు.

## మున్సిపాలిటీలో మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించాలి

### మున్సిపల్ కమిషనర్ ని కలిసిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 15)

బద్వేల్ మున్సిపల్ నూతన కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన యం కృష్ణను పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం (రూరల్) అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, తుమ్మలపెంట సురేష్ బాబు, ప్రముఖ అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, తులసి వెంకట శివ నారాయణ, జొన్నలగడ్డ సుధాకర్ (వస్త్రం) తదితరులు కమిషనర్ కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కృష్ణ గారిని శాలువాతో ఘనంగా సత్కరించి, స్వీట్ బాక్స్ అందజేసి తమ అభినందనలు వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ యం కృష్ణ బద్వేల్ మున్సిపాలిటీ బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన సమర్థవంతమైన నాయకత్వంలో బద్వేల్ పట్టణం అన్ని రంగాల్లో ముందంజలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పట్టణంలో ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించాలని, తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించేలా చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్ను కోరారు.

**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కమిషనర్**

అనంతరం కమిషనర్ యం కృష్ణ మాట్లాడుతూ బద్వేల్ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు, ప్రముఖులు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు - ఎస్ఐ రమేష్


(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 15)

రోడ్డు భద్రతను పటిష్టం చేయడమే లక్ష్యంగా మండలంలో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న వాహనదారులపై మండల పోలీసులు కఠినచర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా మండలములోని సోపిరాల గ్రామానికి చెందిన గంటా అవినాష్ అనే వ్యక్తి మద్యం తాగి వాహనాన్ని నడుపుతుండగా అతని పై డ్రంక్, డ్రైవ్ కేసు నమోదు చేసి చీరాల 2వ ఎఎమ్ఎమ్ కోర్టుకు హాజరు పరిచినట్లు మండల ఎస్ఐ ఎస్ రమేష్ తెలిపారు. జడ్జి సదరు వ్యక్తికి రూ.10 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. మండలంలో ఎవరైనా సరే మద్యం తాగి వాహనాలు నడిపితే వారి పై చట్టపరమైన, కఠిన చర్యలు తీసుకుంటామని, రోడ్డు ప్రమాదాల నివారణే వారి ముఖ్య ధ్యేయమని ఎస్ఐ ఎస్ రమేష్ తెలిపారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన యువనేత కందుల విగ్నేష్రెడ్డి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 15)

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను యువ నేత కందుల విగ్నేష్రెడ్డి సోమవారం పొదిలి పట్టణం, మండలంలో వారి నివాసాలకు వెళ్ళి అందజేశారు. 9 మంది బాధితులు ఈ చెక్కులను అందుకున్నారు. చెక్కులను అందుకున్న వారిలో పొదిలి పట్టణానికి చెందిన వరికుంట్ల వెంకటేశ్వర్లు కి రూ.1,48,649, షేక్ షాంషున్ బేగం కి రూ.51,310, యేటి యేసు కి రూ.2,52,446, షేక్ రుఖియాకి రూ.24,001, బత్తుల ఆంజనేయులు కి రూ.69,470, మండలానికి చెందిన పేరం కోటిరెడ్డి కి రూ.50,500, పేరం సుబ్బులు కి రూ.43,836, కొమ్మసాని వెంకటేశ్వరరెడ్డి కి రూ.39,084, శాతరాజుపల్లి ఏడుకొండలు కి రూ.51,884 వెరసి మొత్తం రూ.7,31,180ల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల, పట్టణ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, ముల్లా ఖుద్దూస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎం భాష, శివాలయం మాజీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, పొదిలి పట్టణ, మండల తెలుగుయువత అధ్యక్షులు షేక్ కాలేషా, పోపూరి నరేష్, వరికుంట్ల నిరంజన్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

